www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 15 | నవంబర్ | 2026 | పేజీలు: 08



పుస్తక పఠనంతోనే విజ్ఞానం

గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్: పుస్తకం మనకు అమ్మలాంటిదని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. షార్ట్‌కట్ చదువులకు స్వస్తి పలికి, పుస్తకాలను పూర్తిగా చదివి విషయ పరిజ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించుకోవాలని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..మిగతా 2లో



అప్రమత్తతతోనే భద్రత

అవినీతిపై ఉక్కుపాదం

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నాబార్డు డీడీఎం విజయకుమార్ పసుల

జనగామ, అక్షిత బ్యూరో: రఘునాథపల్లి మండలం కుసుంబాయి తండా గ్రామ పంచాయతీ ఆవరణలోని మారి సంస్థ వాటర్‌షెడ్ కార్యాలయంలో నాబార్డు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ..మిగతా 2లో



తరువులే మన బతుకు తెరువులు

డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

హిమాన్ను 23వ జన్మదినోత్సవం సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్‌లో పూలు పండ్ల మొక్కల నాటకం

ఖమ్మం/అక్షిత బ్యూరో : వరంగల్ అడిషనల్ కలెక్టర్ గణేష్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఎకో క్లబ్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఎకో క్లబ్ మహిళా విభాగపు సభ్యురాలు కె. నాగమణి– సైదులు దంపతుల కుమారుడు హిమాన్ను 23వ ..మిగతా 2లో

సైబర్ భద్రతకు అత్యాధునిక వేదిక

నర్సింహారెడ్డి కళాశాలలో అత్యాధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

సైబర్ ప్రపంచాన్ని శాసించేందుకు సిద్ధమవుతున్న భవిష్యత్ ఇంజినీర్లు

సుప్రజ టెక్నాలజీస్ సిఈఓ సంతోష్



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడలో గల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ విభాగంలో అత్యాధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం అయ్యింది. సుప్రజ టెక్నాలజీస్ వారి సౌజన్యంతో, కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి దార్శనికతలో, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి సారథ్యంలో, విద్యావేత్త, కళాశాల డైరెక్టర్ డా. ఏ.మోహన్ సమర్థ మార్గదర్శకత్వంలో ..మిగతా 2లో

సైబర్ భద్రతకు అత్యాధునిక వేదిక

మొదటి పేజీ తరువాయి...

ఈ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఈఓ సంతోష్ మాట్లాడుతూ మా సంస్థ ప్రతి అప్లికేషన్ కు సెక్యూరిటీ ను అందిస్తుందని, మా పరిశోధనలో ప్రతి అధ్యాపకుడిని, విద్యార్థులను భాగస్వాములను చేస్తామని, ఆలోచన – నైపుణ్యం – జ్ఞానం పంచుకోవడమే మా సూత్రమని తెలిపారు. ఈ సెంటర్ లో సుమారు 250 కి పైగా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు, టూల్స్ ను ఇన్‌స్టాల్ చేశారని, ఇవి అధ్యాపకులకు, విద్యార్థులకు అద్భుతమైన అభ్యాస, పరిశోధన వేదికగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుప్రజ టెక్నాలజీస్ సిటిఓ ఉపేంద్ర రెడ్డి, కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా ఏ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్ లోకానాథం, కోశాధికారి శ్రీ జె. త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా. ఏ. మోహన్, ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డా. డి. కోటేశ్వర రావు, అధ్యాపకులు, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

మొదటి పేజీ తరువాయి...



గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, విశ్లేషణ సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో డిజిటల్ పుస్తకాలు, ఆన్‌లైన్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3 కేటగిరీల్లో మొత్తం 23 గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ మిషన్ ద్వారా పాఠకులకు మరిన్ని పుస్తకాలు, విజ్ఞాన వనరులు అందుబాటులోకి తీసుకురావచ్చని చెప్పారు. గ్రంథాలయాల్లో పుస్తకాల సంఖ్యను పెంచడంతో పాటు, డిజిటల్ సదుపాయాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని, సంప్రదాయ పుస్తకాలతో పాటు డిజిటల్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా ప్రతి ఒక్కరూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, మాజీ గ్రంథాల చైర్మన్ గాధ వినోద్ రెడ్డి ,ప్రతిక్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి,గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, గ్రంథాలయ అధికారి ఎస్. వేణుగోపాలచార్యులు, ఆర్ కుసుమశ్రీ ,రాజేష్, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

తరువులే మన బతుకు తెరువులు

మొదటి పేజీ తరువాయి...

జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని బీసీ స్టడీ సర్కిల్ ప్రాంగణంలో పూలు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ తరువులే మన బతుకు తెరువులు అని పేర్కొన్నారు. చెట్లే మన జీవనాధారమని స్వచ్ఛమైన గాలి పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ ఎల్‌నినో వంటి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో పచ్చదనం పెంపొందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న వరంగల్ అడిషనల్ కలెక్టర్ గణేష్ చౌరవ మార్గదర్శకత్వం ప్రోత్సాహం అభినందనీయమని ఎకో క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం ఎకో క్లబ్ అధ్యక్షులు రామచందర్ కార్యదర్శి రాకం శ్యాంబాబు కోశాధికారి టీవీ రాజు నాగమణి ముఖ్య అతిథి డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఉష ఎకో క్లబ్ సభ్యులు బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్యనిష్టే సమృద్ధికి మార్గం

మొదటి పేజీ తరువాయి...



నాబార్డు డీడీఎం విజయకుమార్ పసుల హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సత్యనిష్టే సమృద్ధి' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవినీతి నిర్మూలన ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలని అన్నారు.

అలాగే బ్యాంకుల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి వ్యక్తిగత లేదా ఖాతా వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని హెచ్చరించారు.

సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం 'మీపై కేసు నమోదైంది.. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. వెంటనే జరిమానా చెల్లించాలి' అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారని వివరించారు. ఇలాంటి కాల్స్ వచ్చినప్పుడు భయపడకుండా, ఎలాంటి నగదు బదిలీ చేయకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో అవినీతికి సహకరించబోమని, తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో కుసుంబాయి తండా రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గుగులోత్ కొమురెల్లి, కంచనపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ మూడు ధర్మ, మహిళలు, రైతులు, మారి సంస్థ ప్రతినిధులు మారపాక వెంకటస్వామి, గ్యారా నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు
నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: సోమశిల దుర్ఘటన జరిగి 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడుతో పాటు పోలీసు అమరవీరులకు జిల్లా ఎస్పీ డి.జానకి ఘనంగా నివాళులర్పించారు.

మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశి నాయుడు సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి అమరవీరులను స్మరించుకుంటూ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు.

1993 నవంబర్ 14న సోమశిలలో విధి నిర్వహణకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో అప్పటి జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు సహా మొత్తం 9 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వీరమరణం పొందారు. ఈ ఘటన రాష్ట్ర పోలీసు చరిత్రలో ఒక విషాదకర ఘట్టంగా నిలిచిపోయింది.





సోమశిల దుర్ఘటనలో అమరులైన వారు:

పరదేశి నాయుడు -- ఐపీఎస్, కిషోర్ కుమార్ -- ఎస్ఐ, శివ ప్రసాద్ -- ఎస్ఐ, రంగారెడ్డి -- హెడ్ కానిస్టేబుల్, ఎన్. ప్రసాద్ -- కానిస్టేబుల్,సుభాన్, జహాబ్ ఇక్బాల్ , జయరాములు, షేక్ హైదర్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, అమర పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారు చూపిన ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ నేటితరం పోలీసులకు ఆదర్శమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆత్మస్థైర్యంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, నగేష్, కృష్ణయ్య, అశోక్ కుమార్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జనంపల్లిలో ఘనంగా బాలల ప్రత్యేక గ్రామసభ

బాలల హక్కులు, ప్రభుత్వ సౌకర్యాలపై విద్యార్థులకు అవగాహన

రామన్నపేట, అక్షిత ప్రతినిధి: మండలంలోని జనంపల్లి గ్రామంలో బాలల ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సౌకర్యాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న పాఠశాల యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

అనంతరం విద్యార్థులతో దేశభక్తి గీతాలు ఆలపింపజేసి వారిలో దేశభక్తి భావాన్ని పెంపొందించారు. పిల్లలు ఉత్సాహంగా పాటలు పాడుతూ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో చేపట్టిన బోర్‌వెల్ రీఛార్జ్ పనులను అధికారులు పరిశీలించారు. భూగర్భ జలాల పెంపునకు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆవుల రాములు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





తల్లి బిడ్డల సంరక్షణే ధ్యేయం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన మహిళలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకున్నప్పుడు, వారి నవజాత శిశువుల సంరక్షణ కోసం 'లియెన్నం హెల్త్ కిట్లులి' పంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారులి తెలిపారు. గత ఏడాది నవంబర్ 14న



తన సొంత నిధులతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఏడాది పూర్తి చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పలువురు నవజాత శిశువుల తల్లులకు లియెన్నం హెల్త్ కిట్లనులి పంపిణీ చేశారు. ఇప్పటివరకు పెద్ద సంఖ్యలో తల్లులకు హెల్త్ కిట్లు అందించడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగుపరచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. తాను ఎప్పటికప్పుడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శిస్తూ, అక్కడి పరిస్థితులను సమీక్షించడం ద్వారా వైద్య సేవల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లులు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పేద కుటుంబాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్వేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవారత్న అంతర్జాతీయ అవార్డుకు ఎంపికైన

తాండూరు ప్రముఖ వ్యాపారవేత్త శంకర్ యాదవ్

అవార్డు స్వీకరణకు న్యూఢిల్లీకి పయనం..
వెంట వెళ్లిన బీసీ సంఘం
కన్వీనర్, ప్రముఖ పాత్రికేయులు..



తాండూరు అక్షిత ప్రతినిధి: తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శ్రీ సాయి పుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ ప్రతి ష్ఠాత్మక సేవారత్న అంత ర్జాతీయ అవార్డుకు ఎంపి కయ్యారు. వివిధ రంగాల్లో సేవలు, సామాజిక కార్యక్రమాల పట్ల ఆయన చూపుతున్న ఆసక్తి నేపథ్యంలో ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్త మవుతోంది.

ఈ అవార్డును స్వీకరించేందుకు శనివారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శంకర్ యాదవ్ న్యూ ఢిల్లీకి బయలుదేరారు. ఆయన తో పాటు బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్, ప్రముఖ సీనియర్ పాత్రి కేయులు పి. వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కుర్వా విజయ్ కుమార్ ఢిల్లీకి పయనమయ్యారు.

ఆదివారం న్యూఢిల్లీలోని కరోల్ బాగ్ గద్వాల్ భవన్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో సేవారత్న అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు, వివిధ శాఖలకు చెందిన ప్రముఖులు హాజరు కానుండగా, వారి చేతుల మీదుగా శంకర్ యాదవ్ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోనున్నారు.

తాండూరుకు చెందిన వ్యాపార వేత్త అంతర్జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అవార్డు తాండూరు పట్టణానికి గుర్తింపు తీసుకురావడంతో పాటు స్థానికంగా ఆనందాన్ని నింపిందని, పలువురు అభి ప్రాయపడుతున్నారు.

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన

సుజాత రాముడు పిఎసిఎస్ చైర్మన్ డిసిసి జనరల్ సెక్రటరీ



ఐజ అక్షిత న్యూస్: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సంకాపురం రాముడు మరియు పిఎసిఎస్ చైర్మన్ సుజాత మాట్లాడుతూ... బాలలే దేశ భవిష్యత్తు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పోషకాహారం మరియు సమాన అవకాశాలు కల్పించాలి. పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి,వారి కలలను సాకారం చేసుకునేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనీ వారు అన్నారు.

బాలల హక్కులను కాపాడుతూ, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి, ప్రతి చిన్నారికి సంతోషకరమైన బాల్యాన్ని అందించాలని వారు తెలిపారు.

ఈ సందర్భంగా సుజాత రాముడు జిల్లా ప్రజలకు, చిన్నారులందరికీ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

చేపల వ్యర్థాలతో సేంద్రీయ ఎరువు

సందర్శించిన ఎమ్మెల్యే,కలెక్టర్



వరంగల్, అక్షిత బ్యూరో: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో చేపల వ్యర్థాలతో తయారు చేస్తున్న సేంద్రీయ ఎరువులు, చేపలతో తయారు చేస్తున్న వివిధ రకాల పచ్చళ్ల ప్రదర్శన మేళా లో పాల్గొని స్టాల్స్ ను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు సంబంధిత శాఖల అధికారులు మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా గ్రామసభ నిర్వహణ

నేటి బాలలే -రేపటి పౌరులు

బాలలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు

గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్యా ప్రాముఖ్యత, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, బాలల భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది. ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు అందరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ గ్రామసభకు హాజరై తమ విలువైన అభిప్రాయాలు, సూచనలు అందించిన గ్రామ పెద్దలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు మరియు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.బాలల భవిష్యత్తే గ్రామ భవిష్యత్తు -- వారి అభివృద్ధే మనందరి బాధ్యత.

అంబటిపల్లి గ్రామంలో బాలల దినోత్సవం

గ్రామ సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ రెడ్డి



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీవాణి హనుమంత్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు..ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్యా ప్రాముఖ్యత, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, బాలల భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది. ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు అందరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ,గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్షిత బ్యూరో: బాలలందరికీ సమాన అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించనున్న బాలల వారోత్సవాలు నర్సంపేటలోని సంజీవని చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డాక్టర్ మోహన్ రావు -- వినోద దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంజీవని ఆశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.



అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, రక్షణ కల్పించడంతో పాటు వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. బాలల భవిష్యత్తుతోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి సురక్షితమైన, సంతోషకరమైన బాల్యాన్ని అందించేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి మాట్లాడుతూ బాలల అభివృద్ధి, సంక్షేమం, విద్యాభివృద్ధి, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. బాలలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకురాలు, డీసీపీఓ బత్తిని కళ్యాణి, మధురిమ,సంజీవని ఆశ్రమం నిర్వాహకులు రమ, జ్యోతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో క్రమశిక్షణే విజయానికి పునాది

ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...

ప్రిన్సిపల్ గంజి శ్రీనివాస్



చౌటుప్పల్/ అక్షిత న్యూస్ : విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల,సమయపాలన,నైతిక విలువలు,కష్టపడి పని చేసే తత్వం ఎంతో కీలకమని ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ గంజి శ్రీనివాస్ అన్నారు.చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల,కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ అధ్యాపక బృందంతో కలిసి భారత తొలి ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంజి శ్రీనివాస్ మాట్లాడుతూ... పిల్లలంటే ఎంతో ఇష్టపడే నెహ్రూను చిన్నారులు ప్రేమగా "చాచా నెహ్రూ"అని పిలుచుకునేవారని విద్యార్థులకు తెలిపారు. బాలల పట్ల ఆయనకున్న ప్రత్యేక అభిమానం, వారి విద్యా, అభివృద్ధిపై చూపిన శ్రద్ధకు గుర్తుగా ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీ ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుపై పూర్తి ఏకాగ్రతతో దృష్టి సారించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. రానున్న వార్షిక పరీక్షల్లో పది,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభం

గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా పాఠశాల గ్రంథాలయాన్ని శనివారం రోజున గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య చేతుల మీదగా ప్రారంభం చేశారు.పుస్తకాలే మన నిజమైన స్నేహితులు, జ్ఞానానికి మొదటి మెట్టు.విద్యార్థులలో పఠనాసక్తిని పెంచాలనే లక్ష్యంతో మన పాఠశాలలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్నాము.అని గ్రామ సర్పంచ్ పూజారి లిఈశ్వరమ్మ బుడ్డయ్య తెలియజేశారు.

ఈ గ్రంథాలయంలో కథల పుస్తకాలు,సాధారణ జ్ఞాన గ్రంథాలు, మహనీయుల జీవిత చరిత్రలు,పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంటాయి.విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం చదవడానికి కేటాయించి,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ఇంచార్జి హెచ్ఎం బాసమోని కొండయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ నెంబర్లు కాట్రావత్ రాజు, నేనావత్ వెంకట్, గుత్తి వెంకటయ్య, ఇతర నాయకులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గద్వాల సోషల్ రెస్పాన్స్ బిలిటి టీం సభ్యులు



గద్వాల అక్షిత ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన హసీనా భర్త జహంగీర్ గద్వాల టౌన్ ఆసుపత్రిలో108 వెహికల్ (కాంట్రాక్టు)డ్రైవర్ గా పనిచేస్తూ ఈ సంవత్సరం జనవరి నెలలో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడం జరిగింది. ఈయనకు భార్య హసీనా ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. ఈమె జీవనోపాధి నిమిత్తం ప్రైవేట్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సందర్భంలో ఆకస్మాత్తుగా జహంగీర్ చనిపోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉండి జీవనం కొనసాగిస్తున్నారు . పెద్ద అమ్మాయి ఈ సంవత్సరం ఒక ప్రైవేట్ స్కూల్లో చదువుతుంది. ప్రస్తుతం అమ్మాయి స్కూల్ ఫీజు కట్టడానికి అలాగే కుటుంభ పోషణ నిమిత్తమై ఆయన భార్య హసీనా ఇబ్బంది ఉందని మా సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం కు అమ్మాయి స్కూల్ ఫీజు విషయంలో ఆర్థికంగా సహాయ పడాలని రిక్వెస్ట్ చేయడంతో ఆమెకు మా టీమ్ నుండి రూ 35,000/- రూపాయలు అలాగే రూ 10,000/- రూపాయల నిత్యావసర సరుకులు కృష్ణవేణి చౌరస్తా నందు గల శివ బాలాజీ ఆసుపత్రి లో టీం సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, సుదర్శన్, వెంకట్రాముడు, బెంజావేను, సంజీవ్, మురళి,నగేష్,శ్రీనివాసులు,అయ్యన్న,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

16న పిల్లల ప్రజావాణి - బాలల సమస్యలపై ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: బాలల ప్రజావాణి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్తో పాటు జిల్లాలోని అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పిల్లల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. బాలల హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు వారి సమస్యలకు పరిష్కారం చూపడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. కలెక్టరేట్లో సోమవారం సాధారణ స్వీకరణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యం, వైద్య సదుపా యాలు,పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్య, రవాణా, అంగన్వాడీ కేంద్రాలు, పోషకాహారం, మధ్యాహ్న భోజనం, బాలల భద్రత,సంరక్షణ తదితర సమస్యలపై పిల్లలు నేరుగా వినతులు సమర్పించవచ్చన్నారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ఈనెల16న ఉదయం 7 నుంచి 8 గంటల వరకు డిఆర్ఓ, మరియు డిడబ్ల్యూ ఓ, ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలల విద్యార్థు లు తమ ఫిర్యాదులు,సూచనలను అధ్యాపకులు లేదా ప్రిన్సి పాళ్లకు అందజేయాలని సూచించారు.పిల్లల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటికి సకాలం లో పరిష్కారం చూపడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని కోరారు.

సోమిడి యాదవ్ నగర్ గల్లీకి మోక్షం కలిగేనా?

పాలకులు మారుతున్న పరిస్థితులు మాత్రం యధాతదం

దశాబ్దాలు గడిచినా దిక్కులేని పరిస్థితి

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినోళ్లకే మా ఓటు అంటున్న కాలనీవాసులు.



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 62వ డివిజన్ సోమిడీ యాదవ నగర్ గల్లి సమస్య సమస్యగానే ఉంది. గత మూడు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్ కు ఓట్లు వేయడం జరిగిందని మూడు పర్యాయాలు కార్పొరేటర్లు ఉన్నా కూడా గల్లి సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు.

సమస్యల వలయంగా యాదవ నగర్ కాలనీ :

యాదవ్ నగర్ గల్లి ప్రజలు పెళ్లి అయినా, వినాయక చవితి, దసరా పండుగ,బతుకమ్మ పండుగ అయిన ఈ గల్లీ గుండా ప్రయాణించాలంటే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ ప్రాంతంలో చనిపోయిన వారిని తీసుకుపోవాలంటే ఒక సైడ్ పాడను వంచి తీసుకపోవడం జరుగుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలు ట్రాక్టర్లు ఈ ప్రాంతం గుండా వెళ్లలేక చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒక వాహనం ఎదురుగా వస్తే ఇంకో వాహనం ఎదురుగా వెళ్లలేని ఆందోళన స్థితిలో ఉన్నామని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఐదు దశాబ్దాలు గడిచినా... సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

యాదవ్ నగర్ గల్లి సమస్య దాదాపు 50 -60 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటికీ గల్లి వాసుల సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదు.ఈ ప్రాంతంలో సుమారు 150 నుండి 200 కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా ఈ సమస్య కారణంగా ఇబ్బందులు

ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీలు మారాయి కానీ యాదవ్ నగర్ గల్లి సమస్య మాత్రం అలాగే ఉంటుందని తీవ్ర ఆందోళనలో ఉన్నారు.ఈ సమస్యను కేవలం ఒక వ్యక్తి సమస్యగా కాకుండా, ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్న యాదవ్ నగర్ కాలనీ కుటుంబాలందరి సమస్యగా చూడాలని యాదవ్ నగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు .

శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసుల డిమాండ్ :

గ్రేటర్ వరంగల్ అధికారులు ఈ సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించి, వాస్తవ పరిస్థితిని స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని యాదవ్ నగర్ కాలనీ వాసులు కోరుతున్నారు . రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గల్లీని వెడల్పు చేసి ప్రయాణికుల ఇబ్బంది కలగకుండా చూడాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు

స్థానిక ఎమ్మెల్యే, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి :

యాదవ్ నగర్ గల్లి సమస్య త్వరగా పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే,మున్సిపల్ కమిషనర్, స్థానిక అధికార పార్టీ నాయకులు ఈ ప్రాంతంలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు .



అమరుల త్యాగాలను మరువలేము

సోమశిల దుర్ఘటన జరిగి నేటితో 33 సంవత్సరాలు పూర్తి

నక్సల్స్ పెట్టిన మందుపాతర పేలి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడుతో సహా 8 మంది మృతి

వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పూలమాల వేసి నివాళులు అర్పించిన

జిల్లా అదనపు ఎస్పి ఎన్ వెంకటేశ్వర్లు





నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: పరదేశి నాయుడు 1987 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్ గా సెలెక్ట్ అయి 09.11.1993 నా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్పీగా రావడం జరిగింది అట్టి సమయంలో పీపుల్స్ వార్ గ్రూపు ప్రాబల్యం ఎక్కువగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉంది, పరదేశి నాయుడు పిడబ్ల్యూజి చేస్తున్న అరాచకాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది, అట్టి విషయాన్ని గమనించిన పీపుల్స్ వార్ గ్రూప్ వారు జిల్లా ఎస్పీ గారిపై ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ప్రయత్నించారు.

ఆ సమయంలో సోమశిల లోని ఫారెస్ట్ అతిథి గృహాన్ని మావోయిస్టులు పేల్చి వేశారన్న సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ గారు తన సిబ్బందితో కలిసి 14.11.1993 న సోమశిల వెళ్లారు, ఎస్పీ వచ్చారు అన్న సమాచారం అందుకున్న మావోయిస్టులు ఆయన తిరుగు ప్రయాణం లో ప్రయాణిస్తున్న బస్సు శుద్ధగట్టు మలుపు వద్దకు రాగానే ముందే అమర్చుకున్న మందు పాత్ర పేల్చారు,ఈ దుర్ఘటనలో ఎస్పీ గారితో పాటు మిగిలిన సిబ్బంది అక్కడికక్కడే వీరమరణం పొందారు ఈ దుర్ఘటన రాష్ట్ర పోలీస్ చరిత్రలో ఒక విషాద ఘట్టంగా మిగిలింది .ఈ దుర్ఘటనలో చనిపోయిన పోలీసుల వివరాలు

పరదేశి నాయుడు(ఐపీఎస్), కిషోర్ కుమార్(ఎస్సై), శివ ప్రసాద్ (ఎస్సై), రంగారెడ్డి(హెడ్ కానిస్టేబుల్), ఎన్ ప్రసాద్ (కానిస్టేబుల్), సుభాన్ (కానిస్టేబుల్),జహీబ్ ఇక్బాల్ (కానిస్టేబుల్), జయ రాములు(కానిస్టేబుల్),. షైక్ హైదర్ (కానిస్టేబుల్)

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరదేశి నాయుడు గారి త్యాగాలను స్మరించుకుంటూ నేటితరం పోలీసులు ఆయన ఆశయాలు, ఆదేశాలు తప్పకుండా పాటించాలని ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోలీసులు ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జగన్, రాఘవరావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై బీజ్జ.శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు శివాజీ, గౌస్ పాషా, ప్రశాంత్, కళ్యాణ్ యాదవ్, రాంరెడ్డి లతోపాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాండ్ర గ్రామంలో బాలల సంక్షేపం మరియు రక్షణ కమిటీ సమావేశం

పిల్లలందరూ పాఠశాలలో చదువుకోవాలి

ఉప సర్పంచ్ సరిత ఈదవయ్య



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సాయి లీల ఆధ్వర్యంలో బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి గ్రామ ఉప సర్పంచ్ సరిత ఈదవయ్య పాల్గొని మాట్లాడుతూ ముందుగా బాలల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని , పిల్లలతో పనులు చేయించడం చట్టరిత నేరం, బాల్య వివాహాలు చేయకూడదు. పిల్లల అక్రమ రవాణా అరికడదాం. వివిధ చట్టాలపై మాట్లాడడం జరిగింది. గ్రామంలో ఎవరు కూడా బాల్య వివాహాలు చేయరాదని గ్రామపంచాయతీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి లీల, వార్డు సభ్యులు ఆనందు, అంగన్వాడి టీచర లక్ష్మమ్మ, లలిత,లక్ష్మమ్మ, ఆశా కార్యకర్త వెన్నెల, దాసరి ఆంజనేయులు, బండి వెంకటేష్ ,అల్లంపల్లి కిషన్ ,లింగం, శ్రీను, ఎండి యాసుఫ్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ యాదవ్. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డు కు చెందిన తలసాని అనంతరెడ్డి 16 వార్డు కు చెందిన శంకర్ సింగ్ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నిన్న రాత్రి మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి వారివారి ఇంటికి వెళ్లి మృతదేహాలకు పూలమాలలు వేసి వాళ్ల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి ధైర్యం చెప్పడం జరిగింది అన్న వెంట దున్న సురేష్ నవీన్ పరుశరామ్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు ఎండి. అమీనొద్దిన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా తెలుసున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు వెంటనే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైబు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లయ్య, రమేష్, అనిల్ జంగయ్య, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్‌లోని గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వృత్తులు, హోదాలను ప్రతిబింబించేలా డాక్టర్లు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ఆర్మీ జవాన్లు, వ్యవసాయ రైతుల వేషధారణలతో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు.

విద్యార్థులు తమ వేషధారణ ద్వారా సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల భక్తి, ప్రతి వృత్తి పట్ల గౌరవం, క్రమశిక్షణ, మానవీయ విలువలను చాటిచెప్పారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత, దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి మంచి లక్షణాలను అలవర్చుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

డైరెక్టర్ సాదిపల్లి లక్ష్మి విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి చిన్నారిలోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, అలాంటి ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా బాలల గ్రామసభ నిర్వహణ

బాలల హక్కులు, విద్య, ఆరోగ్యంపై అవగాహన





నారాయణపేట, అక్షిత బ్యూరో: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం దామరగిద్ద తండా గ్రామపంచాయతీలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల గ్రామసభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ శరణ్ నాయక్ ఆధ్వర్యంలో బాలల గ్రామసభ నిర్వహించి బాలల హక్కులు,విద్య, ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా బాలలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించేలా ప్రోత్సహించారు. బాలల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి బాలుడు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని, బాల కార్మికత్వం, బాల్యవివాహాలను ప్రోత్సహించకుండా బాలల భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో అల్లర్లు సృష్టించేందుకు కుట్ర

మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ఈద్గావద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి యత్నం

దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్, కమిషనర్ లకు బీజేపీ కార్పొరేటర్ల ఫిర్యాదు



కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండానే ఈద్గా వద్ద రిటైనింగ్ వాల్ కట్టి, మొక్కలు నాటి మత విద్వేషాలు రగిలించాలని కుట్ర చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కార్పొరేటర్లు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ముందున్న ఈద్గా



వద్ద కొందరు వ్యక్తులు మూడు రోజుల క్రితం (2026 నవంబర్ 11న) రిటైనింగ్ వాల్ కట్టేందుకు కంకర, ఇసుకను తీసుకొచ్చి జేసీబీతో పనులు ప్రారంభించారని ఫిర్యాదు చేశారు. అక్కడే మొక్కలు నాటాలని యత్నించారని పేర్కొన్నారు. ఈ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేదని, కనీసం అనుమతి కూడా కోరలేదని గుర్తు చేశారు. హిందూ, ముస్లిం వర్గాల మధ్య మత విద్వేషాలు రగిలించి గొడవలు సృష్టించేందుకు కుట్ర చేసినట్లు కన్పిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. ఇందులో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత హస్తం ఉన్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేసి కరీంనగర్ లో గొడవలు సృష్టించి విద్వేషాలు రగిలించి బీజేపీని బదనాం చేయడమే లక్ష్యంగా సదరు వ్యక్తులు ఈ కుట్రకు తెరదీసినట్లు ఆరోపించారు. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని ఏ ఉద్దేశంతో ఈ కుట్రకు తెరదీశారో సమగ్ర విచారణ జరపాలని కోరారు. మత విద్వేషాలు రగిలించి కరీంనగర్ లో అల్లర్లు సృష్టించాలని కుట్ర చేసిన వ్యక్తులపై తక్షణమే నాన్ బెయిలెబుల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. ప్రశాంతమైన కరీంనగర్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్, కార్పొరేషన్ విప్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీను, ఉప్పరపల్లి శ్రీనివాస్ తదితరులు అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పోటీ ప్రపంచంలో పుస్తక పఠనం ఎంతో అవసరం

విద్యార్థులు రోజూ గంటసేపైనా గ్రంథాలయాన్ని సందర్శించాలి

భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు,యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలని భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ అన్నారు.. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నిలుస్తాయన్నారు...

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడారు..నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, పిల్లలంటే ఎంతో ఇష్టపడే మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలు సహా అనేక కార్యక్రమాలకు నెహ్రూ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఉంటే విద్యార్థులు, యువత విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన సిలబస్, స్టడీ మెటీరియల్ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు జిల్లాలోని 12 గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, యువత ప్రతిరోజూ కనీసం గంటసేపైనా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు..

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 15న పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ సభ్యత్వ నమోదు, 16న వ్యాసరచన పోటీలు, గ్రంథాలయ ప్రతిజ్ఞ, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖన పోటీలు, 19న విద్యార్థినులకు రంగోలి పోటీలు, 20న ముగింపు సమావేశం నిర్వహించనున్నట్లు కోట రాజబాబు గౌడ్ వెల్లడించారు. వివిధ పోటీల్లో విజేతలకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్, కౌన్సిలర్లు రాధ, మేఘన శ్రీనివాస్, కురిమిళ్ళ శ్రీనివాస్, పూర్ణ చందర్, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

జర్నలిస్టుల సంక్షేమంపై పాలకులు స్పందించాలి!

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కల్పించాలి

ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ నాయకుల వినతి

ఈ నెల 25న నిర్మల్‌లో జిల్లా మహాసభలు.. ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం



నిర్మల్, అక్షిత ప్రతినిధి నవంబర్ 14 : ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగో స్తంభంగా నిలుస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ నాయకులు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

ఈ నెల 25న నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నిర్మల్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని యూనియన్ నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించి, పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులకు భరోసా కల్పించాలి

నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు రాస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో పాటు సొంత ఇంటి స్థలం లేక అనేక అవస్థలు పడుతున్నారని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు.



25న జిల్లా మహాసభలు

జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సవాళ్లపై ఈ నెల 25న జరిగే జిల్లా మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎంపీపీకి ఆహ్వానం

జిల్లా మహాసభలకు హాజరుకావాలని మాజీ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్‌ను సైతం యూనియన్ నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు గాండ్ల రాజశేఖర్, జిల్లా కోశాధికారి వీ. ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ డి. యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, పూసాల పోశెట్టి, వేణుగోపాల్, తన్వీర్, జిల్లా కార్యదర్శులు జల్ద మనోజ్, హనుమాన్లు, భోజారెడ్డి, రాజేశ్వర్, డీఎస్ మధు, గంగాధర్, చంద్రశేఖర్, సాయిరాజ్ గౌడ్, శివరామకృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్, భోజన్న, వెంకటరమణ, కోడే మధు, ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, లింగేశ్వర్, జహీర్, రమేష్, మల్లేష్, బ్రహ్మం, రాజన్న, ఇంథయే ఆలీ, ఉమేష్ గుప్తా, మధుకర్ తదితరులు పాల్గొన్నారు...

భారత్ సమ్మిట్‌ను వ్యతిరేకిస్తూ బీజేపీ భారీ నిరసన

భారత్ సమ్మిట్ కాదు దేశవ్యతిరేక సమ్మిట్

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

కరీంనగర్ అక్షిత బ్యూరో: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'ను వ్యతిరేకిస్తూ కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తెలంగాణ చౌక్ లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో పెద్ద ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మిట్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకావడాన్ని నిరసిస్తూ బీజేపీ శ్రేణులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. దిష్టిబొమ్మలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర పెనుగులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుమారు గంటపాటు సాగిన ఈ ఆందోళనతో తెలంగాణ చౌక్ పరిసర ప్రాంతాల్లో నలువైపులా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంతో పాటు సుమారు 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నది 'భారత్ సమ్మిట్' కాదని, అది 'దేశవ్యతిరేక సమ్మిట్' అని ఆయన ఆరోపించారు. దేశ ప్రధానిని, దేశ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు, రాజ్యాంగబద్ధ సంస్థలను అగౌరవపరిచే వ్యక్తులకు హైదరాబాద్‌ను వేదికగా మార్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు.రాష్ట్రంలో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ సర్కార్, ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలాంటి సదస్సుల పేరిట రాజకీయ డ్రామాలు ఆడుతోందని, విద్రోహ శక్తులను ఏకం చేసేందుకు వస్తున్న రాహుల్ గాంధీ రాకను దేశభక్తులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వై.సునీల్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట్ రెడ్డి, గుజ్జ శ్రీనివాస్ రావు, కనమళ్ళ గణపతి, ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఎర్రబెల్లి సంపత్ రావు, గాజుల



స్వప్న, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు, వాసాల రమేష్, జిల్లా కార్యదర్శులు గుంజెటి శివ, కోల అశోక్, చెపూరి సత్యం, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, బత్తులలక్ష్మీనారాయణ ,శ్రీనివాస్ నాయక్, సమీ పర్వేజ్ ,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, అలివేలు సమ్మిరెడ్డి, జాన పట్ల స్వామి, సుధాకర్ పటేల్ ఐటీ ఇంచార్జి అన్నాజీ వినీత్, కార్పొరేటర్లు భూపతి రవీందర్, మాసం గణేష్, పొన్నం మొండయ్య, జీవి రమణ, మహిళ నాయకురాలు విజయ, మామిడి చైతన్య, జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, తణుకు సాయి, బండారి గాయత్రి, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ లతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజీవ్ ట్రస్టు భవనంలో నెహ్రూ జయంతి వేడుకలు



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజీవ్ ట్రస్ట్ భవనంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండీ . ఖాయుం, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, కోశాధికారి నల్ల నర్సింహ, సీతారామాలయం ధర్మకర్త ఆవుల ఏసు యాదవ్, ఐఎన్టి యుసి జిల్లా కార్యదర్శి సమకూర రాజయ్య, మాజీ ఉపాధక్షులు మాదాని గోపాల్, మాజీ శాదికాన చైర్మన్ ఎండీ . అజాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల జంగయ్య ఉదరి యాదయ్య, నిమ్మల ప్రభాకర్, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు సామాట్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తీర్పునోరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ఆవుల రాజు లు పాల్గొనారు.

లిటిల్ స్టార్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విద్యార్థులకు ఆటల పోటీలు, బహుమతుల ప్రదానం

పాఠశాల పూర్వ విద్యార్థి, సివిల్ జడ్జి జనార్దన్ రెడ్డికి సన్మానం



నారాయణపేట, అక్షిత బ్యూరో: కేంద్రం లోని లిటిల్ స్టార్ హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పి. ఉమామనోహర్ గౌడ్, పాఠశాల అడ్వైజర్ పి. సతీష్ కుమార్ గౌడ్ (అడ్వకేట్) బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. ఉమామనోహర్ గౌడ్ మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల,కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఇదే పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి జనార్దన్ రెడ్డి సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన సాధించిన విజయం ప్రస్తుత విద్యార్థులకు గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. అనంతరం జనార్దన్ రెడ్డిని పాఠశాల కరస్పాండెంట్, అడ్వైజర్లు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థుల్లోని సృజనాత్మకతను, కళాత్మక ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు,వైస్ ప్రిన్సిపాల్ రేణుక, ఉపాధ్యాయురాలు రేణుక,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర ఎస్సి సంక్షేమ వసతి గృహం ఏ విద్యార్థులకు వస్తువులు పంపిణీ

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆలేటి కృష్ణయ్య



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: ప్రభుత్వ బాలుర ఎస్సి సంక్షేమ వసతి గృహం ఏ ,కల్వకుర్తి యందు విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేసినటువంటి బెడ్‌షీట్లు, కార్పెట్లు, ఉన్ని దుప్పట్లు, చెప్పులు, బూట్లు, టవల్స్, వాటర్ బాటిళ్లు, సాక్సులు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించి ఒసే మన వసతిగృహానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని హాస్టల్ లో ఆఫీస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆలేటి కృష్ణయ్య విద్యార్థులకు వివరించడం జరిగింది పేదరికం కూడా జయించాలంటే అది ఒక్కటి మార్గం శాశ్వతం అయిందని దానివల్లనే మన జీవితాలు కూడా బాగుపడతాయని వివరించండి ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆలేటి కృష్ణయ్య మరియు క్లాస్ ఫోర్ సిబ్బంది స్పందన సలీం జ్యోతి పాల్గొనడం జరిగింది.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

ప్రభుత్వానికి మిల్లర్స్‌కు కుదరని ఒప్పందంతో ఆగమవుతున్న అన్నదాతలు

పంట నష్టం ఏది.. రైతు భరోసా వచ్చేనా..?

రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి



వలిగొండ/అక్షిత న్యూస్: రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కేవలం ప్రారంభం మాత్రం చేసి పూర్తిస్థాయిలో దాన్ని అమలు చేయడం లేదు అని రైతు హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న పంట నష్టం ఏమైందని రైతు భరోసా వచ్చినా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంతేకాకుండా ప్రభుత్వంకి రైస్ మిల్లర్స్ కు మధ్య ధాన్యం కొనుగోలు విషయం లో ఒప్పందం కుదరకపోవడంతో వీరిద్దరి మధ్య అన్నదాతలు నలిగిపోతున్నారని ఆయన వాపోయారు. రెండు సంవత్సరాల నుండి గోదాములు సరిపోక మిల్లింగ్ అయిన బియ్యం సమయానికి దిగుమతి లేక రెండు పంటల వడ్లు రైస్ మిల్లర్ వద్ద ఉన్నప్పటికీ కొత్త హైబ్రిడ్ రకాల ధాన్యం సీడ్ రావడంతో 67% బియ్యం దిగుబడి రాక నష్టపోతున్నామని తెలిపారు. ఇప్పటికైనా మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరిపి మార్కెట్లలో ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దళారులకు తమ ధాన్యాన్ని అమ్ముకొని నష్టపోతున్నట్లు తెలిపారు. అలాగే దళారుల చేతిలో ధాన్యం తూకంలో రైతులను మోసం చేస్తున్నట్లు తెలిపారు. సైతం అలాగే ఎల్ నినోప్రభావంతో పంట నష్టపోయిన రైతులు కౌలు రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పిన మాటలు కేవలం చెప్పుడు మాటలు పరిమితమయ్యాయి అన్నారు. ఇప్పటికైనా రైతులపై కనికరము ఉంటే ఎలాంటి నిబంధనలు లేకుండా యాసంగి పది ఎకరాలకు రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

వినికిడి లోపం ఉన్నవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలి

కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్సను మరింత ఖర్చు తగ్గించి పేదలకు చేరువ చేయాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





కాజీపేట్, అక్షిత ప్రతినిధి : వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో మెరుగైన చికిత్స అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా కాక్లియర్ ఇంప్లాంట్ వంటి ఖరీదైన చికిత్సలను మరింత ఖర్చు తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు చేరువ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు, వ్యాధుల మూలకారణాల గుర్తింపు, ముందస్తు వ్యాధి నిర్ధారణకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులకు పిలుపునిచ్చారు.

హనుమకొండ బాలసముద్రంలోని సేవకా రీజెన్సీ, రాయల్ డెక్కన్ హోటల్స్‌లో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఈఎన్‌టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏఓఐ తెలంగాణ సహకారంతో నిర్వహించిన 'సీఐ ఫ్రంటియర్స్--2026' సదస్సుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ వైద్య రంగానికి విశేష సేవలందించిన సీనియర్ వైద్యులు, నిపుణులు ఇక్కడ ఉండటం గర్వకారణమన్నారు. సీనియర్ వైద్యుల అనుభవం, మార్గదర్శకత్వం యువ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అపర్ణ ఈఎన్‌టీ హాస్పిటల్, అపర్ణ రాయ్ ఫౌండేషన్ ప్రతినిధులను, ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ కామేశ్వరన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ సుదీప్, తదితరులను పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని ఎంచుకోండి

బాల్యం కారాదు భవిష్యత్తుకు బారం,బాల్యం ఒక వరం



వరంగల్, అక్షిత బ్యూరో: బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ఎంజిఎం సిఎంఓ (క్యాజువల్ మెడికల్ ఆఫీసర్) డాక్టర్ ధర్మపురి అభిలాష్ పిలుపు.నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ లోని న్యూరామన్ హై స్కూల్ లో బాలల హక్కుల దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజిఎం సిఎంఓ (క్యాజువల్ మెడికల్ ఆఫీసర్) డాక్టర్ ధర్మపురి అభిలాష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు,మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా మరీ ముఖ్యంగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండాలని బయట లభించే తినుబండారాలు తినవద్దని విద్యార్థి దశలో ఉన్నప్పుడే విద్యపై దృష్టి సారించి జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ స్టేట్ కన్వీనర్ డాక్టర్, పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ బాలికల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే ముందుగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలపాలని అపరిచిత వ్యక్తులకు దూరంగా ఏదైనా ప్రమాదం జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేయాలని పలు సూచనలు చేసారు.

అనంతరం బాలల హక్కుల దినోత్సవానికి సంబంధించిన గోడ ప్రతులు ఆవిష్కరించి విద్యార్థులకు అందజేయడం జరిగింది.అలాగే బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు.


కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్, కోశాధికారి దూలం సందీప్ సభ్యులు అల్లం నాగరాజు రెడ్డి, ప్రదీప్, కోమల్, దీక్షంద్ర, రమేష్ పాఠశాల కరస్పాండెంట్ రేపల్లె అశోక్ కుమార్ ప్రిన్సిపాల్,రేష్మా కౌసర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

చిన్నారి చిరునవ్వులో చాచా నెహ్రూను చూసుకున్న ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

నెహ్రూ జయంతి సందర్భంగా బాలికకు నగదు బహుమతి..

బాగా చదువుకోవాలని ఆశీర్వాదం

పిల్లలంటే నెహ్రూకే కాదు.. నాకూ ఎంతో ఇష్టం అంటూ ఆప్యాయత



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: పిల్లలంటే ప్రేమ, వారి చిరునవ్వంటే ఆనందం.. ఇదే చాచా నెహ్రూ జయంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చూపించిన మానవతా దృక్పథం. ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఆయన, ఆ కుటుంబంలోని చిన్నారిని ఆప్యాయంగా పలకరించి బహుమతి కొనుక్కోవడానికి నగదు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.

షాద్‌నగర్ పట్టణంలోని 27వ వార్డులో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బుర్ర నాగమణి భర్తకు దూరంగా ఉంటూ పదేళ్లుగా ఒంటరిగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. రేషన్ కార్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమె సమస్యను ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి 24 గంటల్లోనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారు. శనివారం ఆమెకు రేషన్ కార్డుతో పాటు బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా నాగమణి కుమార్తె చిన్నారి కల్పనను చూసిన ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి ఏం చదువుతున్నావని అడిగి తెలుసుకున్నారు. అదే రోజు చాచా నెహ్రూ జయంతి కావడంతో పిల్లలపై తనకున్న ప్రేమను చాటుకుంటూ.. "ఈరోజు చాచా నెహ్రూ జయంతి. ఆయనకు పిల్లలంటే ఎంతో ఇష్టం. నాకు కూడా పిల్లలంటే చాలా ఇష్టం. నీకు నచ్చిన బహుమతి కొనుక్కో.. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి" అంటూ తన జేబులో నుంచి నగదు తీసి చిన్నారికి అందజేశారు. ఒకవైపు నిరుపేద మహిళ కష్టాన్ని గుర్తించి 24 గంటల్లోనే రేషన్ కార్డు సమస్యను పరిష్కరించడం, మరోవైపు ఆ కుటుంబంలోని చిన్నారి మనసులో ఆనందం నింపడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. సహాయం అంటే కేవలం సమస్యను పరిష్కరించడమే కాదు.. ఆ కుటుంబంలో సంతోషాన్ని నింపడం కూడా అని ఎమ్మెల్యే తన చర్యతో చాటిచెప్పారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారిపై చూపిన ఈ ఆప్యాయత, మానవతా దృక్పథం పలువురి ప్రశంసలు అందుకుంది..